


శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గణనాథుడ్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని చాముండేశ్వరీ దేవస్థానం వద్ద వీధిలో మిత్ర మండలి నెలకొల్పిన గణనాథుడ్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దర్శించుకున్నారు. నాయకులు ఆమెకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. గణనాథుని వద్ద ఆమె ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అక్కడ ఆమెను నాయకులు చోళం వెంకయ్య మరియు మిత్రమండలి కమీటి వారు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆమె చాముండేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆమె గోత్రనా మాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ వైష్ణవి, నాయకులు తాళ్ళ నరసింహస్వామి ఆమెను శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం అర్చకులు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు ప్రజలందరికి ఆమె వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు. గత 20 సంవత్సరాలుగా మిత్రమండిలి వారు ఇలా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని వారిని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు,దొడ్ల కోదండరామిరెడ్డి,దుగ్గిశెట్టి హరినాద్, భువనేశ్వరం మురళీ, గుత్తా శ్రీనివాసులు,కిషోర్, ఇమ్మడిశెట్టి గోవిందయ్య, కావలి వెంకటేశ్వర్లు, బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు,నెల్లూరు దయాకర్‌రెడ్డి,ఉసురుపాటిప్రసాద్, వల్లూరు శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యల్లో అంకినపల్లి



**వింజమూరు,సెప్టెంబర్8ప్రభాతవార్త:** విజయవాడను ఇటీవల చుట్టుముట్టిన తుఫాన్ వరద ప్రాంతాల్లో మాజీఎంసిఎ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి , దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలసి వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం కష్టపరిస్థితుల్లో ఉన్నవారిని మంత్రులు, ఎమ్మెల్యేలు ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని , విధివక్రిస్తే ఎవరైనా తప్పించుకోలేరని కావున ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవత్వమని అంకినపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రే స్వయంగా వరదప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ పార్టీ ఎమ్మెల్యేలను,మంత్రులను సైతం ప్రజలకు సహాయపడాలని సూచిస్తూచేస్తున్న పని అభినందనీ యమన్నారు.

## కోవూరు నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలి



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** విఘ్నేశ్వరుని దయతో అన్ని విఘ్నాలు తొలగి కోవూరు నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని బజారు సెంటర్‌లో టీఎన్‌సీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొని విఘ్నేశ్వనికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్న టీఎన్‌సీ యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ వినాయక ఉత్సవాలు బాధ్యతలు చేపట్టిన యువకులు ఏడాదిలోపే ఉద్యోగ వ్యాపారాల్లో స్థిరపడే ఆనవాయితీ కొనసాగుతుందన్నారు. ఈ సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్న యువకులు వచ్చే ఏడాది స్వామివారి ఆశీస్సులతో ఉద్యోగ, వ్యాపారాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు గాదిరాజు అశోక్, వెంకటేశ్వర్లు, బీజేపీ నాయకులు సుబ్బారావు, జనసేన నేత అల్తాఫ్, టీఎన్‌సీ యూత్ సభ్యులు ఉన్నారు.

## డాబాకు కన్నం వేసిన దొంగల అరెస్టు

### - నాలుగు మోటార్ సైకిళ్లు , ఏసీ స్వాధీనం



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** జల్సాలకు అలవాటు పడి చెడు వ్యసనాలకు బానిసలై రాత్రి సమయాల్లో మోటార్ సైకిళ్ల చోరీ చేసి వాటి ద్వారా మూసి ఉన్న డాబాలో దొంగతనం చేసే ముఠాను శనివారం సాయంత్రం కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై రంగనాథ్ గౌడ్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ నెల్లూరు రంగనాయకుల పేటకు చెందిన షేక్ సుభహాన్, వెంకటేశ్వరపురం భగత్‌సింగ్ కాలనీకి చెందిన షేక్ అబ్దుల్ సమద్, అబ్దుల్ వాహిద్‌లు జల్సాలకు అలవాటు పడి చెడు వ్యసనాలకు బానిసయ్యారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 6వ తేది స్థానిక వారధి సెంటర్‌లో ఉన్న వారాహి డాబాకు కన్నం వేసి అందులో ఉన్న ఏసీ, ఫ్యాన్లు, మైక్రో ఓవెన్ ఇన్వర్టర్లు, బ్యాటరీ, సీసీ కెమెరాలు దొంగిలించడం జరిగింది. ఈ మేరకు డాబా యాజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో వారిని శనివారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి 4 మోటార్లు సైకిళ్లు, ఏసీ, ఇతర సామాన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితులను సకాలంలో అరెస్టు చేసిన కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, సిబ్బందికి రివార్డు కొరకు జిల్లా ఎస్పీకి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంగనాథ్ గౌడ్, ఏఎస్సై వెంకటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ రషీద్, పోలీస్ సునీల్ ఉన్నారు.

## తెల్లరాయి తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సైదాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని దేవరతిప్ప కొండ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా శుక్రవారం రాత్రి అక్రమంగా తెల్లరాయి తరలిస్తున్న ట్రాక్టర్‌ను సైదాపురం ఎస్సై ఎన్ కాంతికుమార్ పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా తెల్లరాయి ట్రాక్టర్లలో తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో వెంటనే పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. శనివారం, ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం పట్టుకున్న ట్రాక్టర్‌ను మైనింగ్ అధికారులకు అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామ దేవతకు బంగారు తాళిబొట్టు అందజేత



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన గ్రామ దేవత పక్కేలమ్మ తల్లికి ఆదివారం అదే గ్రామానికి చెందిన బడికాల శంకర్ రఘునాథ్-పుష్పలత దంపతులు బంగారు మంగళసూత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేసి దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి, టీడీపీ సీనియర్ నాయకులు గూటూరు శ్రీధర్‌నాయుడు, నాగారెడ్డి వెంకట్రామిరెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, సూరం వేణు గోపాల్‌రెడ్డి, శివకుమార్, గ్రామస్తులు ఉన్నారు.

# కందుకూరులో భారీ చోరీ

### 24 గంటల్లోగా నిందితులను పట్టుకున్న పోలీసులు

### 760 గ్రాముల బంగారు నగలు, రూ. 3.18 లక్షల నగదు స్వాధీనం

### నిందితులిద్దరూ అన్నదమ్మలే

### అభినందించిన ఎస్పి



**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** జల్సాలకు అలవాటు పడిన అన్నదమ్ములు ఇద్దరూ దొంగతనాల బాట పట్టారు. అన్న ప్రోద్భలం, తమ్ముడి చాకచక్యం వెరసి రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో చిన్న చిన్న దొంగతనాలు మొదలు చోరీల వరకు చేస్తూ పోలీసుల కళ్ళు కప్పి తిరుగుతున్నారు. ఎట్టకేలకు కందుకూరు రూరల్ పోలీసులు ఈ సోదరులు చోరీల ఆట కట్టించారు. శనివారం నాడు కందుకూరు పట్టణంలో జరిగిన ఓ భారీ చోరీ కేసును 24 గంటల్లోగా చేదించిన రూరల్ పోలీసులు పూరిస్థాయిలో సోత్తును రికవరీ చేసుకోవడం గమనార్హం. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను నెల్లూరు జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదివారం నెల్లూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జిల్లాలోని సీతారాంపురం మండల కేంద్రంలని బెస్త కాలనీకి చెందిన మిరప్పల్లి బాల నారాయణ అతని తమ్ముడు చదువును మధ్యలోనే ఆపేసి జల్సాలకు అలవాటు పడి దొంగతనాల బాట పట్టారు. వీరిలో బాల నారాయణపై పై బంగోలు పట్టణంలో ఒక కేసు ఉండగా, అతని తమ్మునిపై సతారాంపురం ప్రకాశం జిల్లా పొదిలి, కనిగిరి పోలీస్ స్టేషన్లతో పాటు శ్రీకాకుళం జిల్లా పలాసలో ఒక కేసుతో పాటు మొత్తం ఏడు కేసులు నమోదై ఉన్నాయి. కందుకూరులో చోరికీ ముందు రోజు కూడా టంగుటూరులో ముద్దాయిలిద్దరూ చోరీ చేయడం విశేషం.

**చోరీ జరిగింది ఇలా...** శనివారం అర్ధరాత్రి కందుకూరులోని గాయత్రి జువెలర్స్‌లో షట్టర్స్ తాళాలు పగలగొట్టి 522 గ్రాముల బంగారు నగలు, కొంత నగదు చోరీకి గురైనట్లు దుకాణ యజమాని అనుముల శెట్టి శ్రీకాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో జ్యువెలర్స్ దుకాణంతో పాటు దాని చుట్టు పక్కల ఉన్న మూడు కిరాణా షాపుల్లోనూ సుమారు రూ. 25 వేలు గదు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. వెంటనే సంఘటన స్థలానికి కందుకూరు డిఎస్పి ఏ. శ్రీనివాస్, కందుకూరు సిఐ కె. వెంకటేశ్వరరావులు దొంగతనం జరిగిన తీరుతనులను పరిశీలించారు. క్లూస్ టీమ్ కూడా సంఘటన స్థలాన్ని చేరుకుని వేలిముద్రంలో ఇతర ఆధారాలు సేకరించారు. దుకాణం మొత్తాన్ని పరిశీలించిన అనంతరం యజమాని శ్రీకాంత్ 760 గ్రాముల బంగారు నగలు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు తెలిపారు. వెంటనే సిఐ వెంకటేశ్వర రావు రంగంలోకి దిగిన దర్యాప్తు బృందం అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. కందుకూరు పట్టణంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో కందుకూరు పట్టణంతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో కందుకూరు సమీపంలోని పలుకూరవారిపాలెం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన బాల నారాయణ అతని తమ్ముడిని అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరికీ గతంలో నేర చరిత్ర ఉండడంతో అనుమానించిన పోలీసులు విచారించగా తామే నేరం చేసినట్లు వారు అంగీకరించారు. వారి వద్ద నుండి చోరీకి గురైన 760 గ్రాముల బంగారు నగలతో పాటు రూ. 3.18 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు నగల విలువ సుమారు రూ. 57 లక్షల వరకు ఉంటుందని ఎస్పి తెలిపారు.



**దర్యాప్తు బృందానికి ఎస్పి రివార్డులు** భారీ దొంగతనం కేసును 24 గంటల్లో చేదించడమే కాకుండా పూర్తిస్థాయి సొత్తును రికవరీ చేసుకోవడంలో ప్రతిభ కనపర్చిన కందుకూరు డిఎస్పి ఏ. శ్రీనివాస్, కందుకూరు సిఐ కె. వెంకటేశ్వరరావు, రూరల్ ఎస్ఐ మహేంద్ర నాయక్, క్లూస్ టీం ఎస్ఐ బ్రహ్మయ్య,కానిస్టేబుల్ రవితేజ, హరిబాబు, నెల్లూరు సిసిఎస్ కానిస్టేబుళ్లు విజయబాబు, మహబూబ్ భాషా, కిషోర్ బాబు, సైబర్ వింగ్ సిబ్బందిని ఎస్పి అభినందించి రివార్డులు ప్రకటించారు.

# ఎంపి వేమిరెడ్డికి సిఎం అభినందనలు



నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త మనసున్న దాత, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఇటీవల భారీ వరదలతో అతలాకుతలమై అల్లాడుతున్న బాధితుల సహాయార్థం కోటి రూపాయల విరాళం అందించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కోటి రూపాయిలు చెక్కును అందించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సిఎం నారా చంద్రబాబు నాయుడు విరాళం అందించిన వేమిరెడ్డిని అభినందిస్తూ ప్రత్యేక లేఖను విడుదల చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించిన వేమిరెడ్డిని అభినందిస్తూ ప్రత్యేక లేఖను విడుదల చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందించిన సహాయం రాష్ట్ర పునరుద్దరణకు ముఖ్యంగా వరద బాధితులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి మీరు అందించిన ఉదార సహకారాన్ని హృదయపూర్వకంగా తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా ప్రజలు భారీ వరదలతో తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో మీరు అందించిన విరాళం బాధితులకు ఉపయోగపడుతుందని ఖచ్చితంగా చెబుతున్నానన్నారు. వరదల వల్ల కలిగిన బాధను తగ్గించడానికి మీ మద్దతును అందించినందుకు నేను మరోసారి మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అంటూ లేఖలో పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న కరెన్సీ వినాయకుడు



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభా తవార్త :** కోవూరు మండలం పడు గు పాడు పంచాయతీ విన్నకోట వారి వీధిలో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఆ ప్రాంత యూత్ ఆధ్వర్యంలో వినా యకచవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. స్వామివారిని కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ఇది చూసేందుకు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ప్రజలు ఆసక్తిగా వస్తున్నారు.

# బిందుమీనన్ ఫౌండేషన్ సేవలు ఎనలేనివి



నెల్లూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త- వైద్యం వైద్యురాలు బిందుమీనన్ ఫౌండేషన్ ద్వారా నిరుపేద ప్రజలకు గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా న్యూరాలజి స్పెషాలిటీ సేవలు అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆనంద్ కొనియాడారు. ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 12వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా నెల్లూరులోని రామమూర్తి నగర్‌లో వార్షికోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత న్యూరాలజి వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఆనంద్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్య భద్రత విషయంలో డాక్టర్ బిందుమీనన్ న్యూరాలజి ఆన్ వీల్స్ అనే ప్రత్యేక మైన వాహనంలో అన్ని వైద్య పరికరాలు ఏర్పాటు చేసుకుని తనతో పాటు మరికొంత మంది డాక్టర్లను తీసుకుని వెళ్లి ప్రతి శనివారం, ఆదివారాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఇళ్ల వద్దనే ఏర్పాటు చేయడం సేవలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఫిట్స్, ఎఫిలెప్సి,స్ట్రోక్ లాంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకునేలా చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ఫౌండేషన్ కార్యదర్శి డాక్టర్ బిందుమీనన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 250 ఉచిత వైద్య శిబిరాలు, 248 అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫిట్స్, ఇతర బ్రెయిన్ స్ట్రోక్ కేసులకు సంబంధించి ఉచిత వైద్య సలహాలు, వైద్యం అందించేందుకు న్యూరాలజీకల్ మొబైల్ యాప్ ఏర్పాటు చేశామన్నారు. ఉచిత వైద్యం అందించేందుకు తనను ప్రోత్సహిస్తూ ఫౌండేసన్ చైర్మన్ కేఎంఆర్ నంబీయార్, వైస్ చైర్మన్ భార్గవి నంబియార్లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు రోగులకు కలెక్టర్ చేతుల మీదుగా ఉచిత మందుల కిట్‌ని అందజేశారు.

# వినాయకుడు ప్రకృతికి దేవుడు !



**కావలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త** విఘ్నేశ్వరుడు శివపార్వతులకు పుత్రుడుగా అందరికి తెలుసునని, ఆయన ప్రకృతికే దేవుడు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో గణనాథుడ్ని దర్శించుకున్నారు. పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్, పోలేరమ్మ అరుగు, పాతవూరు, అడవిరాజుపాళెం, రామమూర్తిపేట, బృందావనం కాలనీలలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. వినాయకుని ఆశీస్సులు కావలి ప్రజలకు వుండాలని ఎమ్మెల్యే దగుమాటి భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వినా

### వినాయకుని నిమర్జన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యకుని నిమర్జన సమయంలో ప్రజలు అప్రమత్తంగా వుండి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. వినాయకుడు శివపార్వతుల పుత్రుడుగా మనకు తెలుసని, వినాయకుడు ప్రకృతికి దేవుడని తెలిపారు. వినాయకుడు మనుషులకు మాత్రమే దేవుడు కాదని ప్రకృతిలో వున్న జీవరాసులంతటికి ఆయన దేవుడన్నారు. అందుకే ఆయనను గణనాధుడునిగా నియమించడం జరిగిందన్నారు. విఘ్నాలు, సమస్యలు పరిష్కారం కావాలన్నా వినాయకుడిని కొలవాలన్నారు.అటువంటి వినాయక చవితిని కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకుంటున్నందుకు సంతోషంగా వుందన్నారు. కావలి నియోజకవర్గంలో దాదాపు 413 విగ్రహాలను నెలకొల్పారన్నారు. ఎంతటి దృఢ సంకల్పం, భక్తితో ఈ విగ్రహాలను ప్రతిష్టించామో వాటి నిమర్జన కార్యక్రమాలను కూడా ఎటువంటి ఆటంకాలు లేకుండా, ఇబ్బందులు లేకుండా యువత మద్యానికి దూరంగా వుంటూ ప్రశాంతంగా చేసుకోవాలని కోరారు. కావలిని కాపు కాసేందుకు ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. మీ అందరితో మమేకమై నడిచేందుకు సిద్దంగా వున్నానన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు విఘ్నేశ్వరుడి ఆశీస్సులు వుండాలన్నారు. కావలి బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాంమాల్యాద్రి, ఉపాధ్యక్షులు రాజారమణయ్య, మోడరన్ స్టోర్స్ నరసింహారావు, బచ్చు వీరాస్వామి, భగత్‌సింగ్ గణేష్ కమిటీ అధ్యక్షులు, జనసేన సీనియర్ నేత యం.వి.సిద్దు, కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపి నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు, తిరివీధి ప్రసాద్, ఎన్డీఏ కూటమి నేతలు, భగత్‌సింగ్ గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సింహపురిలో కొలువు దీరిన ఘణనాధులు
















## వాడవాడలా వినాయక చవితి వేడుకలు



**గుడ్లూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** వినాయక చవితి పండుగ వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపు కున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో వాడవాడలా ప్రజలు మండపాలు ఏర్పాటు చేసి వాటిని పూలతో పండ్లతో ప్రత్యేకంగా అలంకరించి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. పూజారుల ఆధ్వర్యంలో గణనాధులకు వివిధ రకాల పిండి వంటలను నైవేద్యంగా సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను పంచిపెట్టారు. తమ విఘ్నాలన్ని తొలగిపోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ గ్రామాన నిర్వహించిన వినాయక చవితి పండుగ వేడుకలను పెద్దలు, మహిళలు, పిల్లలు ఆనందోత్స వాలతో జరుపుకున్నారు.

## వరద బాధితులకు రూ.50వేలు విరాళం



**కందుకూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** విజయవాడ వరద బాధితుల సహాయార్ధం కందుకూరు పట్టణానికి చెందిన ప్రణవి చిన్న పిల్లలు మరియు కంటి హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ కే.నవీన్ కుమార్, డాక్టర్ ఎన్. ప్రశాంతిలు రూ. 50వేలు విరాళాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి చెక్కు రూపంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ల దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. పేదలకు వైద్య చికిత్స అందించడంలో ఉదారంగా వ్యవహరించాలని వారికి సూచించారు.

## వరద బాధితులకు మున్సిపల్ కాంట్రాక్టర్లు లక్ష విరాళం



**కందుకూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** విజయవాడలో వరదల కారణంగా నష్టపోయిన వారికి సాయమందించేందుకు మున్సిపల్ కాంట్రాక్టర్లు ముందుకొచ్చారు. మొత్తం లక్ష రూపాయలు విరాళాన్ని చెక్కు రూపంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి ఆదివారం అందజేశారు. ఈ విరాళం ఇచ్చిన వారిలో నల్లూరి సుబ్బారావు, రావూరి రామకోటయ్య, గడ్డం మాలకొండయ్య, వడ్డివల్లి వెంకటరావు, రావి వెంకటేశ్వర్లు, దారం మాల్యాద్రి, పెట్లూరి సుబ్బారావు, గొంది నరసింగరావు, పొడపాటి నాగేశ్వరరావులు 10వేలు రూపాయలు చొప్పున విరాళం ఇచ్చారు. కంద్రా నరసయ్య, రావి శ్రీనులు రూ. 5వేలు చొప్పున సాయం అందించారు. వీరందరిని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



ఉలవపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త వినాయక చవితి పర్వదినం సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామంలోని పలు వీధుల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో మండపాలను పోటా పోటీగా ఏర్పాటు చేసి ఉత్సాహభరితంగా పండుగను శనివారం జరుపుకున్నారు. గ్రామాల్లో డప్పు చప్పుళ్లతో ఊరేగించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్ఠించారు. అనంతరం పూజారులతో పూజలు చేశారు. ఆదివారం కొన్ని విగ్రహాలను మేళతాళాలతో డప్పు చప్పుళ్లతో ఊరేగిస్తూ సముద్రంలో నిమజ్జం చేశారు. మండలంలో సుమారు 50 కి పైగా విగ్రహాలు ఏర్పాటు అయినట్లు ఎస్సై అంకమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట

## పల్లెల్లో వినాయక చవితి పండుగ సందడి



**మనుబోలు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** మండలంలో శనివారం వినాయక చవితి పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన మనుబోలు, మండలంలోని పలు గ్రామాల్లో వేడుకగా వినాయక చవితి బొమ్మలకు పూజలు చేసి వినాయక పండుగను సందడిగా జరుపుకున్నారు. శనివారం రాత్రి పిడూరులో భారీ ఎత్తున పాటకచ్చేరి నిర్వహించారు. సినిమా రచయిత ఎం.రత్నం ఆయన అల్లుడు పెంచలయ్య ఆ గ్రామ టీడీపీ నాయకుల సహకారంతో ఇక్కడ పెట్టిన పాట కచ్చేరి అందరిని ఆకట్టుకుంది. చుట్టు పక్కల గ్రామస్తులు పిడూరుకు వెళ్లి వినాయక చవితికి ఏర్పాటు చేసిన పాట కచ్చేరిని వీక్షించారు. కోదండరామపురం బీసీ కాలనీ మనుబోలులో పెద్ద ఎత్తున విఘ్నేశ్వరుడి ప్రతిమలు పెట్టి విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేశారు. స్థానిక కోదండ రామపురం మహిళా మండలి వీధిలో అన్నదానం నిర్వహించారు. బద్దెవోలు, పిడూరుపాలెం, కట్టువపల్లి, కొలవనకుదురు, కాగితాలపూరు, లక్ష్మీనరసింహపురం, కొమ్మలపూడి, గొట్లపాలెం, వీరంపల్లి, వడ్లపూడి, మడమనూరు గ్రామాల్లో వినాయక చవితి బొమ్మలు పెద్దఎత్తున పెట్టి పూజలు నిర్వహించారు. విజయవాడలో వరద బాధితుల తాకిడి వల్ల ఈ సారి వినాయక చవితి ఉత్సవం ప్రభావం కొంత తగ్గిందని చెప్తున్నారు.

## గణేశుడి విగ్రహావిష్కరణ



**నెల్లూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త–వైద్యం** కూటమి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ టీడీపీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు చేతులు మీదుగా ఆదివారం విగ్రహావిష్కరణ నెల్లూరు నగరంలోని స్థానిక 17వ డివిజన్ ఆకుతోట నందు వీపీఆర్ యువసేన అధ్యక్షుడు, నెల్లూరు హబ్ నిర్వాహకులు అరవింద్ రెడ్డి ఆధ్వర్యం లో గణేష్ మిత్రమండలి నెలకొల్పిన వినాయక విగ్రహాన్ని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వినాయక చవితి ప్రజలకు మంచి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతన్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, సుధీర్, సునీల్, పవన్, వీపీఆర్ యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కావలి సెల్ఫీ పాయింట్ వద్ద సందడి చేసిన కావలి ఎమ్మెల్యే కుటుంబం




కావలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త కావలి పట్టణ ట్రంకురోడ్డులో అన్న క్యాంటిన్ వద్ద వంద అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన జాతీయ జెండా, ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్ వద్ద రాత్రి విద్యుత్ కాంతుల మధ్య ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో సందడి చేశారు. సెల్‌ఫోన్‌లో సెల్ఫీలు తీసుకున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో సెల్ఫీ పాయింట్ వద్ద నిలబడటంతో జనం గుమికూడారు. కావలికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా స్వీయ నిధులతో రూపొందించిన ఈ సెల్ఫీ పాయింట్ కావలిని ఎంతగానో ఆకర్షిస్తోంది. ఈ సెల్ఫీ పాయింట్ ఐకాన్ వద్ద అల్లుడు బినీత్‌రెడ్డి, కుమార్తెలు సంహితారెడ్డి, డాక్టర్ దగుమాటి వెన్నెలతో ఎమ్మెల్యే దగుమాటి నిలబడి సందడి చేశారు.

## ఆరోగ్యమే మహాబాగ్యము - వైద్యాధికారిణి డా॥మణిదీపిక

## అయ్యవారిపల్లెలో పోషకాహార మాసోత్సవాలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 8, ప్రభాతవార్త** ఆరోగ్యమే మ హాబాగ్యమని వలేటివారిపాలెం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డా॥మ ణిదీపిక ప్రజలకు సూచిం చా రు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తిచేశారు. సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణనిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న సహాకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె వివరించారు. శుక్రవారం మండలంలోని అయ్యవారిపల్లెలో అ ంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మహ్ మరియు ముందుస్తు వినాయకచవితి సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు ప్రాజక్టు సీడీపీవో శర్మిష్ఠ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డా॥ మణిదీపిక ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మహిళా సంక్షేమశాఖ ద్వారా ప్రభుత్వం



గర్భవతులకు బాలింతలుకు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీడీపీవో మాట్లాడుతూ ఈ నెల 30వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషకాహారమాసోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా సెక్టార్‌ల సూపర్‌వైజర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించు ఈ కార్యక్రమాల ద్వారా ఆరోగ్యానికి అవసరమైన పోషకాహారలభ్యత, మరియు వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలన్నారు. సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను క్రమం తప్పకుండా పంపాలన్నారు. అదేవిధంగా గర్భవతులు, బాలింతలుకు అందించు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం దాత ప్రగడ శ్రీను చిన్నారులకు పలకలు బహుకరించారు. శ్రీలక్ష్మి, పూజిత, నారాయణమ్మలకు శ్రీమంతం జరిపించారు. చిన్నారులు పర్రెబాబుకు అన్నప్రాసన పర్రె సహస్రకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీసిబ్బంది పార్వతి, కోటేశ్వరి, సుమలత, చంద్రకళ, శిరీషాలతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**విడవలూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** విడవలూరు గ్రామదేవతగా వెలసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం అర్చనలు, అభిషేకాలు వైభవంగా చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అదే విధంగా రాత్రి అమ్మవారికి పూలంగి సేవ కార్యక్రమ ఘనంగా చేశారు. అనంతరం భక్తమండలి భజన బృందం వాళ్ళు భక్తి గీతాలు ఆలపించారు. ఈ

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు



**బిట్రగుంట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని గ్రామాల్లో వాడవాడలా వినాయక చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలను నెలకొల్పి పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో గణేష్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ మండపాలు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించి పూజా కార్యక్రమాలు చేశారు. బోగోలు రాజ వీధిలోని స్వర్గీయ అమర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి సాయిబాబా సేవకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబా సేవకులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేసిన శానం కృష్ణ దంపతులు



**కావలి రూరల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** వినాయక చవితి సందర్భంగా కావలి పట్టణంలోని 18వ వార్డుకు చెందిన శానం కృష్ణ, దివ్యప్రణీత దంపతులు కావలి రూరల్ మండలం నడింపల్లి గిరిజన కాలనీలోని మహిళలందరికి 65 చీరలు, కాలనీవాసులకు స్వీట్లు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శానం కృష్ణ మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినం సందర్భంగా గిరిజన మహిళలకు చీరలు, కాలనీవాసులకు స్వీట్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. గత 15 సంవత్సరాలుగా 18వ వార్డు నందు పెళ్ళిళ్ళకు, శుభకార్యాలకు ఫ్రిజ్‌లు, బీరువాలు, డబుల్‌కాట్ మంచాలు తదితర గృహోపకరణ వస్తువులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా ఈ వార్డులో ఎవరికి ఏ అవసరం వచ్చినా వారంతా మా కుటుంబ సభ్యులుగా భావించి అవసరమైన సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రతి సంక్రాంతికి వార్డులోని మహిళలకు చీరలు, రంజాన్‌కు ముస్లిం మహిళలకు చీరలు అందజేశామన్నారు. గత సంవత్సరం నుండి నడింపల్లి గిరిజన కాలనీలో చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. జీవితాంతం పేద ప్రజలకు సహాయం చేయడానికి కృతనిశ్చయంతో వున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానం కృష్ణ కుమారుడు శానం తన్మయ్‌రాణ, కుమార్తె వేదసంహితలు పాల్గొని తండ్రి కృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆగకుండా భవిష్యత్‌లో కూడా మేము కూడా కొనసాగిస్తామని తెలిపారు.

## జెఆర్‌పేట ఎక్స్‌టెన్షన్ ఏరియా వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు



**ఆత్మకూరు, సెప్టెంబర్8ప్రభాతవార్త:** ఆత్మకూరులోని జెఆర్‌పేట ఎక్స్‌టెన్షన్ ఏరియాలో శనివారం వినాయక చవితి ఉత్సవాల్లో ఆత్మకూరు సిఐ గంగాధర్ దంపతులు, సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వర్‌రెడ్డి దంపతులు, స్థానిక డాక్టర్లు జాగర్లమూడి ప్రణీత్, డాక్టర్ శ్రీనివాస్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఓబులురెడ్డి, ప్రసాద్‌నాయుడు , సురేంద్రరెడ్డి, సి.వి.రెడ్డి, వెంకటరెడ్డి, రవీంద్రకుమార్, మాల్యాద్రిరెడ్డి, రామిరెడ్డి, నాగేశ్వరరావ్, అయ్యన్న, వెంకటేశ్వర్లు రెడ్డి, వెంకటరమణ, కాజారెడ్డి లు పాల్గొన్నారు. వినాయకుని విగ్రహాన్ని రాపూరు శ్రీధర్‌రెడ్డి దంపతులు సమర్పించారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని చెరుకూరి సింహాద్రి ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు ఉత్సవాల్లో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలు, స్థానిక మార్ష్బతో కోలాటం, హాస్య నాటికలు తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## చిరమనలో రక్తదాన శిబిరం




**అనుమసముద్రంపేట, సెప్టెంబర్8ప్రభాతవార్త:** వినాయకచవితి సందర్భంగా ఏఎస్‌పేట మండలంలోని చిరమన గ్రామంలోని తూర్పువీధి యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ టిడిపి నాయకులు కాటంరెడ్డి నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి అయినా రక్తదానం అందించాలని సూచించారు. రక్తదానం అందజేస్తే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. రక్తదానం వలన మరొక ప్రాణాన్ని కాపాడినట్లు ఉంటుందన్నారు. ఈసందర్భంగా న్యూ లైఫ్ ఆధ్వర్యంలో రక్తదాన యూనిట్లను సేకరించారు. ఈకార్యక్రమంలో తూర్పువీధి యూత్‌నాయకులు, యువత ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకచవితి వేడుకలు



**వరికుంటపాడు, సెప్టంబర్8,ప్రభాతవార్త:** మండలంలో వినాయక చవితి సందర్భంగ వేడుకలను అత్యంత వైభవంగ భక్తి శ్రద్దలతో నిర్వహించారుప్రతి గ్రామంలో పోటాపోటీగ వినాయక మండపాలను ఏర్పాటుచేసి యువత కేరింతల నడుమ పూజలు నిర్వహించారు. మండపాలను విద్యుత్‌దీపాలతో పుష్పాలతో అలంకరించారు. గణనాదుడికి వివిద రకాల నైవేద్యాలు సమర్పించారు. వేద మంత్ర శ్చరణలమద్య మహిళలు పెద్ద ఎత్తునపాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పామూరుపల్లి, తొడుగపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహాలవద్ద మండల టిడిపిపార్టీ కన్వీనర్ చంద్ర మధుసూధన్‌రావు, తెలుగుయువత అధ్యక్షుడు మజ్జి లక్ష్మీనారాయణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కనియంపాడు గ్రామంలో మండల తెలుగు దేశంపార్టీ ప్రధానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్ అద్వర్యంలో యువత పెద్దసంఖ్యలో పాల్గొని వినాయకునికి పూజలు చేశారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**జలదంకి, సెప్టంబర్8,ప్రభాతవార్త:** జలదంకి మండలంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుపకున్నారు. గ్రామాలలో పలు కూడలలోగణనాదుల విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామి వారికి ప్రత్యేకపూజలు చేశారు. ఈఏడాది పాడిపంటలు సంవృద్దిగ పండి కుటుంబాలు



సుఖసంతోషాలతో తులతూగాలని వేడుకున్నారు. పల్లెల్లో వేడుకల సందడి ఎలావుందంటే ఒకరికొకరు పోటీపడి విగ్రహాలు ఏర్పాటుచేయడమే కాకుండ విద్యుత్ దీపకాంతులతో వెలుగొందేటట్లు చేశారు. రాత్రివేళ సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు భజనలు కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగ నిలిచాయి. స్వామివారి ఉత్సవాలు సాంప్రదాయ బద్దంగ సాగాయి. కొన్ని గ్రామాలలో మూడు, మరికొన్ని గ్రామలలో ఐదు రోజులు ఉత్సవాలు నిర్వహించేవిదంగ ఏర్పాట్లు చేశారు. ఎటుచూసిన గణేష్ మహరాజ్‌కేజై అన్న నినాదాలు మిన్నంటు తున్నాయి. యువత సందడితో ఆయా విగ్రహాలవద్దకేరింతలే కేరింతలు అన్న వాతావరణం నెలకొంది. ఈవేడకుల సందర్భంగ పోలీస్ పకడ్బంది నిఘాపెట్టి అనుక్షణం అప్రమత్తంగ వుంది. నిర్వా హకులుకూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండ గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని జంగం వీధిలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఆదివారం భారీస్థాయిలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు గణనాథునికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్ర మానికి ఉభయకర్తలుగా సింగర రమణయ్య-వెంకమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జంగం వీధి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సైన్స్ ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలి




**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** జనవిజ్ఞాన వేదిక అనేది సైన్స్ వేదిక అని, ఇది సమాజంలో శాస్త్ర దృక్పదంతో సంబంధం లేకుండా మూడ నమ్మకాలను అన్యాయాలను ఎదిరించి సామాన్య ప్రజానీకాన్ని చైతన్యవంతులను చేయడమే ఈ వేదిక ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర జేవీవీ ప్రధాన కార్యదర్శి కె. రామారావు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో ఆదివారం కోవూరు జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు ఎండీ గౌస్ అధ్యక్షతన 17వ వార్షిక జన విజ్ఞాన వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక చేపట్టే కార్యక్రమాల సమయంలోవరైనా మతానికి వ్యతిరేకమని జేవీవీ సభ్యులను చాలామంది ప్రజలు అవమానించిన సందర్భాలు కూడా చాలా ఉన్నాయన్నారు. అటువంటి వాటిని ఎదుర్కొని జన విజ్ఞాన వేదిక ప్రజల్లో చైతన్యం తెస్తుందన్నారు. సామాజిక మార్పు కోసం సమసమాజ నిర్మాణం కోసం మరో నూతన ప్రపంచ ఆవిర్భావం కోసం ప్రజా సైన్స్ ఉద్యమంలో కలిసి నడుద్దాం.. పిడికిలి బిగిద్దాం అని పిలుపునిచ్చారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని ఎగురవేసి జనవిజ్ఞాన వేదిక గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షులు ఉదయభాస్కర్, రాష్ట్ర కార్యదర్శి కాలేషా, జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, ఏఐఎల్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్. ఇ్కయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పుల్లయ్యలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా జన విజ్ఞాన వేదిక సభ్యులు హాజరయ్యారు.

## వాడవాడాల భక్తి శ్రద్ధలతో వినాయచవితి వేడుకలు

**రాపూరు, సెప్టెంబరు8ప్రభాతవార్త :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రాపూరు మండలంలోని అన్ని గ్రామాలలో వాడ, వాడలాభక్తి శ్రద్దలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఇందులో బాగంగా తోలిరాజు తాత్కాలిక గణపతిని ఏర్పాటు చేసిన గణేష ఉత్సవ నిర్వాహకులు



పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు ఉదయం గణపతికి పూజలు నిర్వహించారు. మద్యాహ్నం పలు వినాయక విగ్రహాల వద్ద అన్నదానం నిర్వహించారు. రాత్రి ఉట్టి మహోత్సవంపలు రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. యువకులు పెద్ద ఎత్తున డిజేలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాల ముందు డ్యాన్స్‌లతో సందడి చేశారు. ఒక్కో సెంటర్‌లో ఒక్కో రకమైన వినాయకుని ప్రతిష్ఠింప చేశారు. శివాలయంలో అర్ధచంద్రనిపై వున్న వినాయక స్వామి విగ్రహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

ఫోటో 01 ఆర్‌పిఆర్(

## మంచి పౌష్టికాహారంతో..మంచి ఆరోగ్యం

**రాపూరు, సెప్టంబరు8ప్రభాతవార్త :** మంచి పౌష్టికాహారం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ తెలిపారు. మండల కేంద్రమైన రాపూరులోని బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్‌వైజర్ ధనమ్మఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహార విశిష్టతను తెలియ చేశారు. ప్రతి ఒక్కరు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పెరటి చెట్ల పెంపకం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వున్న ఆహారపదార్థలను పోందవచ్చని చెప్పారు. అనంతరం తక్కువ ఖర్చుతో తయారు చేసిన పౌష్టికాహారాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీకార్యకర్తలు మెహతాజ్, ఆసీఫా, షాభీరా, రమా, ప్రమీలా, సహాయకురాలు కవిత, ఆరోగ్య కార్యకర్త హరిత, పలువురు గర్భవతులు, బాలింతలు, చిన్నారుల తల్లితండ్రులు వున్నారు.

## ఘనంగా చేజర్లలో వినాయకచవితి వేడుకలు

**చేజర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో వినాయకచవితి వేడుకలు అన్ని గ్రామాలలో శనివారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా తూర్పు కంభం పాడు గ్రామంలో వినాయ కచవితి వేడుకలు ప్రత్యేకంగా నిర్వహించారు. వినాయక



విగ్రహ దాత నలకొండ శ్రీనివాసులునాయుడు వారి కుటుం బసభ్యులు వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉద యం గణపతి పూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి భారీగా మహిళలు విచ్చే సి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అలా గే యనమదల, చేజర్ల, మడపల్లి, పుల్లనీళ్లపల్లి, పెరమళ్ళపాడు, తదితర గ్రామా లలో వినాయకచవితి వేడుకలు కోలహలంగా యువకులు నిర్వహిం చారు. కొన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహి ంచారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాధుని ఉత్సవాలు



**బుచ్చి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో గణనాధుని ఉత్స వాలు ఘనంగా జరిగాయి. ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు మిత్ర బృందం నేతృత్వంలో గణనాధుని ఘనంగా ఏర్పాటు చేసిస్వామి వారికి ప్రత్యేకంగా అభిషే కాలు, పూజలు నిర్వహించారు. అనంతరం మద్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. పెద్దఎత్తున గ్రామ ప్రజలు గణనాధడ్ని దర్శించుకున్నారు.

## ముంపు ప్రాంతాల్లోని వరద బాధితులకు అండగా కావలి సంయుక్త సేవా సంస్థ



**కావలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో దాతల సహకారంతో విజయవాడ ముంపు ప్రాంతాల్లోని వరద బాధితులకు అండగా నిలిచి ఆహార పొట్లాలు అన్ని అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. విజయవాడ సముద్ర తీరానికి సమీపంలో వున్న ముంపు ప్రాంతాలైన పెదలంక, పెసరలంక, మద్యగురు, కిష్కందపాళెంలోని వరద బాధితులకు ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు భోజనం, పాలు, మజ్జిగ, బ్రెడ్ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్స్, సైబాల్ డబ్బాలు, చిన్నపిల్లలకు డైపర్లు, మహిళలకు స్టేఫ్రీలు అందజేశారు. సురేంద్రతో పాటు కార్తీక్ ఫౌండేషన్ ఫౌండర్ కార్తీక్, వారి శిష్యులు పాల్గొని ఆహారంతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లంక గ్రామాల్లోకి తమ వాహనం వరద కారణంగా వెళ్లలేకపోవడంతో అక్కడి నుంచి ట్రాక్టర్‌లో వెళ్లి వరద బాధితులకు సేవలు అందించడం జరిగిందని గంగపట్నం సురేంద్ర తెలిపారు. లంక గ్రామాల్లో వరద బాధితులకు తమ సంస్థ ద్వారా అందజేసిన దాతలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## దగదర్తి శివాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**దగదర్తి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** దగదర్తి గ్రామంలోని శివాలయంలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. కిషోర్ స్వామి ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడిని పూలతో అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్దప్రసాదాలు స్వీకరి ంచారు. భారీ స్థాయిలో అన్నదానం నిర్వ హించారు.

## హిందూ మతం అభివృద్ధికి అర్చకులు పాటుపడాలి



**అల్లూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** అల్లూరు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విశ్వహిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ అర్చక, పురోహిత విభాగ ప్రముఖులు శివశంకర్ విచ్చేసి అల్లూరు మండల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ హిందూ మతం అభివృద్ధికి, సనాతన ధర్మం కాపాడుటకు అర్చకులు, పురోహితులు దేవాలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని కోరారు. రామాయణం, భారతం, భగవత గ్రంధాలను ప్రజలకు వివరించి భగవద్గీత గురించి ప్రతి హిందూ తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల బ్రాహ్మణ సేవ అధ్యక్షులు కె.వెంకట రాధాకృష్ణరావు, రేవూరు గోవిందరావు, ముప్పిరాల అనిల్‌శర్మ, చేజర్ల హనుమాచార్యులు, కారుమంచి సుబ్బారావు, కాళహస్తి రాధాకృష్ణ, ఉదయగిరి వెంకట వరద ఫణిసాగర్‌దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరు మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**అల్లూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** వినాయక చవితి వేడుకలను అల్లూరు మండలంలోని పలు వాడల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అల్లూరు తూర్పు వీధిలోని ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన భారీ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని భక్తులు భారీ గణనాధుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కొలాహలంగ ఎడ్ల బండలాగుడు పోటీలు



**జలదంకి, సెప్టంబర్8,ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగ రెండవరోజైన ఆదివారం మండలకేంద్రమైన జలదంకిలో ఎడ్ల బండ లాగుడు పోటీలు కోలాహలంగ సాగాయి. స్థానిక గంగాభవాని సమేత జానకీ రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన విగ్రహ కమిటివారు ఈపోటీలను నిర్వహించారు. జిల్లా నలుమూ లలనుంచి విచ్చేసిన పది పందెపు జోడీలు పాల్గొని సత్తాచాటాయి. పోటీలను తిలకించేందుకుజనం అదికసంఖ్యలో విచ్చేసి తమ ఉత్సాహాన్ని చాటారు. అత్యంత ఆశక్తికరంగ జరిగిన పోటీలలో మొదటి స్థానంలో కోవూరు నియోజకవర్గపడుగుపాడుకు చెందిన హేమంత్‌రెడ్డి ఎడ్లు నిలిచాయి. మొదటి బహుమతిని జలదంకి దండా ఎలమందారెడ్డి మెమోరియల్ కింద వారి తనయులుదండా అనీల్‌కుమార్‌రెడ్డి, నరసారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డిలు 20వేల రూపాయలను అందజేశారు. రెండవ స్థానంలో బుచ్చిరెడ్డిపాళెం జొన్నవాడఅంకయ్య ఎడ్లు నిలిచాయి. ద్వితీయ బహుమతిని జలదంకి లక్ష్మీ నరసింహ బ్రిక్స్ యజమాని పులిగుంట మహేందర్‌రెడ్డి 15వేలు అందజేశారు. అలాగే మూడవ స్థానంలో దామర మడుగుకు చెందిన దువ్వూరు శైలజారెడ్డి ఎడ్లు నిలువగ 10వేల బహుమతిని పులిగుంట మహదే వరెడ్డి కుమారుడు మారుతీరెడ్డి అందజే శారు. నాల్గవ ప్లేస్‌లో గోగులపల్లెకు చెందిన కృష్ణతేజ ఎడ్లు నిలిచాయి. నల్గవ బహుమతి కింద శివాలయం యూత్ కమిటివారు 7వేల నగదును అందజే శారు. ఐదవ స్థానంలోచౌదరిపాళెంకు చెందిన గోవిందరెడ్డి ఎడ్లు నిలువగ 5వేల రూపాయలనువాకా మహదేవరెడ్డి ప్రకటించి అందజేశారు. ఈ పోటీలను విజయవంతంగనిర్వహించిన కమిటివారిని గ్రామస్తులు ప్రత్యేకంగ అభినందిం చారుపాల్గొన్న ఎడ్ల ఎజమానులను కమిటి వారు ఘనంగా సత్కరించి తమ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. జలదంకి ఎఎస్‌ఐ హరిబాబు ఆద్వర్యం లోగట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు.

## శ్రీచాముండేశ్వరి అమ్మవారి కుంభాభిషేకం ముహూర్తానికి సమావేశం



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలో గంగపట్నం గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ చాముండేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద మహా కుంభాభిషేకం జరుపుటకు ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహా కుంభాభిషేకం జీవ ధ్వజస్తంబ నూతన ఏర్పాటు కాలభైరవ స్వామి నూతన ప్రతిష్ఠ ఆలయ సుందరీకరణ మొదలగు కార్యక్రమాలకు శుభ ముహూర్తం నిర్ణయించుటకు శైవాగమ ప్రతిష్ఠాచార్య, ఆలయ నిర్మాణ వాస్తు సిద్దాంతి బ్రహ్మశ్రీ నూతలపాటి సుబ్బయ్య శర్మ విచ్చేసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పై ముఖ్య ఘట్టాలను శుభముహూర్తము నిర్ణయించుటకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు సుధాకర్‌రెడ్డి, అమ్మ హ్యాచరీస్ దుగ్గా శంకర్‌రెడ్డి, పూజారులు నూతలపాటి అనిల్ శర్మ, కొండూరు వెంకటరమణారెడ్డి, బొద్దుకూరు సుధీర్, పుటికం సూర్యనారాయణ, మెట్ట రమేష్‌రెడ్డి, ఆలయ సిబ్బంది శరత్ నాయుడు, పూర్ణిమ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు



**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్, శాసనమండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనచారి పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి ఖాది వస్త్రము, పూలమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ నడియాడినటువంటి ఈ ప్రదేశం సందర్శించడం చాలా సంతోషకరమని, పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో చరిత్ర చాలా గొప్పదని, స్వాతంత్ర్య పోరాటంలో పినాకిని గాంధీ ఆశ్రమం యొక్క కృషి ఎనలేనటువంటిదని ఆయన తెలియజేశారు. అనంతరం ఆయనకు గాంధీ ఆశ్రమం కమిటీ సభ్యులు కో కన్వీనరన నెల్లూరు రవీంద్రారెడ్డి, గంపల మంజుల, కందికటు రాజేశ్వరి, ఖాదీ శాలువా, ఖాది మాలతో ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ రవికుమార్, కురుగొండ గ్రామం హరి ప్రైవేటు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హరికుమార్ ఆశ్రమంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్యవేదిక నియోజకవర్గ అధ్యక్షుడుగా షేక్ మహబూబ్ భాషా



**కందుకూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కందుకూరు నియోజకవర్గ ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడిగా షేక్ మహబూబ్ భాషాని పట్టణంలోని ముస్లిం వర్గాలు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నాయి. ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షుడిగా ఎన్నికైన మహబూబ్ భాషాకు పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మీరు ముస్లింల పక్షాన మరింత బలంగా మీ గళం వినిపించాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ముస్లిం ప్రతినిధులు కోరుకున్నారు.

## అందరికి విద్యే ఉజ్వల భవిష్యత్



**కావలి రూరల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** అందరికి విద్యే ఉజ్వల భవిష్యత్ అని లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొండారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ఆదివారం కావలి సమీపం ముసునూరు కొత్త గిరిజన కాలనీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలకొండారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో క్షేత్ర స్థాయిలో నిరుపేదలుగా జీవిస్తున్న యానాది గిరిజనుల బిడ్డలు బడి బయట తిరగకుండా పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించాలని కోరారు. బాల్య వివాహాలు నిర్వహించకుండా విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గిరిజన బాలబాలికలకు విద్యను అందించడం సామాజిక బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా గిరిజన తల్లిదండ్రులు విద్యపై అవగాహన పెంచుకుని వారి బిడ్డలను బాలకార్మికులుగా మార్చకుండా వారికి ప్రభుత్వం కల్పించిన గిరిజన గురుకుల పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్‌ను మార్చాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన కాలనీకి చెందిన మహిళలు లక్ష్మి, రత్నకుమారి, పిల్లలు పాల్గొన్నారు.

## పెదపట్టపుపాలెంలో పూరిల్లు దగ్ధం...3 లక్షల మేరకు ఆస్తి నష్టం



**కావలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం పెదపట్టపుపాళెం గ్రామంలోని కుర్రా శ్రీను నివాసం అగ్నికి ఆహుతైంది. ఇంట్లో వారంతా విఘ్నేశ్వరుడు మండపాల దగ్గరకు వెళ్లి దర్శించుకుని వచ్చేలోగా పూరింట్లో నిప్పులు చెలరేగి అగ్నికీలలుగా మారాయి. ఇంట్లో వున్న నగదు, నగలు, బట్టలు, సామాన్లు అన్ని పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులతో రోడ్డు పాలయ్యారు. భారీగా ఎగిసిన మంటల్ని ఆపడానికి ఎవరు సాహసించలేదు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శికి సన్మానం



**విడవలూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాన పెంచలరావును ఆదివారం ఆత్మకూరు ఆయన నివాసంతో కలిసి విడవలూరు గ్రామానికి చెందిన రాష్ట్ర దళిత మహిత టిడిపి నాయకురాలు పల్లం శేషమ్మ ఆధ్వర్యంలో పలువురు మహిళలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి నాయకులను కార్యకర్తలను పార్టీ బలోపేతం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని పెంచలరావును కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు నాగూరి మరియమ్మ, గోళ్ల సుభాషిని, అరగలా లక్ష్మమ్మ, కాకాని దేవసేన, జువ్వుకుంట చిన్న కొండయ్య, రజిని, ఇమానీలు తదితరులు పాల్గొన్నారు.

## కలుజుపై నుండి జారి పడి తలారి మృతి

**మనుబోలు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండలంలోని బద్దెవోలు గ్రామంలో శుక్రవారం రాత్రి రొయ్యలగుంట వెళ్తూ కలుజుపై నుండి కాలు జారి పడి తలారి మోహన్(60) మృతి చెందాడు. వినాయక చవితి పండుగ రోజు ఈ ఘటన బద్దెవోలు దళిత వాడలో విషాధానికి గురి చేసింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బద్దెవోలు గ్రామానికి చెందిన మోహన్ రొయ్యలగుంటలు సాగు చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఆ గుంటలకు వెళ్లే ప్రయత్నంలో కలుజుపై నుండి నడిచి వెళ్తూ కాలుజారి 15 అడుగుల ఎత్తులో నుండి కింద పడ్డాడు. కాలుజారి పడిన మోహన్ కలుజు చెక్కలకు తగిలి తీవ్రంగా గాయపడి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం మృతదేహాన్ని గుర్తించి బంధువుల ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు మృతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శనివారం వినాయక చవితి కావడంతో ఈ ఘటన ఆ దళిత వాడలో విషాధానికి గురి చేసింది. పండుగ వాతావరణంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపై తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్, ఆర్ఐ, వీఆర్వోలు విచారం వ్యక్తం చేసి ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఎస్సై రాకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## 12న సీపీఎం ఉలవపాడు శాఖ మహాసభ



**ఉలవపాడు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** సీపీఎం ఉలవపాడు మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు ఎస్‌డి గౌస్ భాషా అధ్యక్షతన వరిగ చేను సంఘంలోని కొమరగిరి వెంకటేశ్వర్లు ఇంటి వద్ద జరిగింది. సమావేశంలో పార్టీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈనెల 12వ తేదీ నుండి ఉలవపాడు మండలంలో అన్ని శాఖల మహాసభలు ప్రారంభం కానున్నాయని, 12వ తేదీన ఉలవపాడులోని రెండు శాఖల మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడేళ్లుగా ప్రజా కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతాంగ సమస్యల పైన ఎలాంటి కృషి నిర్వహి ంచామో సమీక్షించి భవిష్య త్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని జీవీబీ కుమార్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఏ విధంగా స్పందించాలో మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు పార్టీ సభ్యులు సానుభూతిపరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ రోజు జరిగిన మండల కమిటీ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కే.వెంకటేశ్వర్లు, ఏలూరి నాగార్జున, కే.శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



**సైదాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీధుల్లో గణేశుని విగ్రహాలు ఏర్పాటు చేసి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## డిఎస్‌పిని కలిసిన మాజీ ఎంపిపి



చేజర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ఆత్మకూరు డిఎస్‌పిగా వేణుగోపాల్ ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేపధ్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు చేజర్ల మండలం మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు ఆత్మకూరు డిఎస్‌పి కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వేణుగోపాల్‌ని శాలువాతో ఘనంగా సత్కరించి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. చేజర్లల మండలంలో ఉన్న పలు సమస్యలపై డిఎస్‌పి దృష్టికి తీసుకొని వెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు.

## వాడవాడలా వినాయక ఉత్సవాలు



వింజమూరు, సెప్టెంబర్8ప్రభాతవార్త: వింజమూరు మండలంలో వినాయచవితి సందర్భంగా వాడవాడలా గణనాధుని విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాలతో ప్రతి ప్రాంతం కళకళలాడుతున్నాయి. వింజమూరులోని గోనుగుంట రామయ్యశెట్టి కళ్యాణమండపం లో కంకులతో తయారుచేసిన వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహం ప్రజలను ఎంతో ఆకర్షించింది. బంగ్లాసెంటర్, యా దవ్ బజార్, ఆటోనగర్, వైశ్యాబజార్ , నడుమూరు, కొత్తూరు, యర్రబల్లిపాళెం, బిసికాలనీ, సుజాతన గర్, జైభీంనగర్ ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిసి కాలనీ లోని విగ్రహం వద్ద తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ హాజరై స్థానికులతో కలసి స్వామివారి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. గణనాధుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆశించారు.

## జై జై గణేష - జయములనివ్వు గణేషా



వింజమూరు, సెప్టెంబర్8ప్రభాతవార్త: వింజమూరులోని హిందూనగర్‌లో వినాయకచవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి గణపతికి తొలి పూజ నిర్వహించారు. జైజై గణేష, జయములనివ్వు గణేషా అంటూ భక్తులు జై కొట్టారు. ఆప్రాంత వాసులు ఎంతో భక్తితో, సరదాగా స్వామివారి పూజల్లో పాల్గొని స్వామివారిని విఘ్నాలు తొలగించాలని కోరారు. స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి భక్తులు పండ్లు, కుడుములు, పొంగలి తదితరాలను నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు. విద్యుద్దీపాలతో వినాయకుడిని అలంకరించారు. ఈ కార్యక్రమంలో హిందూనగర వాసులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు విరాళాలు విరివిగా అందించండి



**వింజమూరు, సెప్టెంబర్8ప్రభాతవార్త:** విజయవాడలో వరదకు గురైన ప్రజలను ఆదుకునేందుకు వింజమూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు , ఉద్యోగులు, ప్రజలు విరివిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి కోరారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో వరద బాధితుల సహాయార్థమై విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతమెన్నడూ లేని విధంగా విజయవాడను వరదలు చుట్టుముట్టి ప్రజలను ఇబ్బంది పెట్టాయని, వారి ఆస్తులను కూడా కోల్పోయారని వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలు అందిస్తున్నారని అక్కడి ప్రజల ఇబ్బందులను చూసి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నేను సైతమంటూ నాలుగు రోజుల నుండి విజయవాడ లోని వరదప్రాంతాల్లో పర్యటించి సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు మండలం తరపున వరదబాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలను అందించాలనికోరారు. మండలం తరపున వచ్చిన మొత్తాన్ని సిఎంసహాయనిధికి అందజేస్తామన్నారు.

## వరదబాధితులకు రెండు లక్షల ఆర్ధికసాయం



**వరికుంటపాడు, సెప్టంబర్ 8, ప్రభాతవార్త:** వరదప్రభావిత ప్రాంతాలలో వుండేవారికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచన మేరకుమండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామ సర్పంచ్ పూండ్ల నాగేశ్వరి, లక్ష్మీనరసయ్య దంపతులు ముఖ్యమంత్రి సమాయనిదికి రెండు లక్షలరూపాయల చెక్కును శనివారం ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు అంద జేశారు. ఈసందర్భంగ సర్పంచ్ తనయుడు డాక్టర్ అశోక్‌చౌదరి మాట్లాడులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు వరదబాదితులకోసం పడుతున్న కష్టాన్ని వరదబాధితులకు అండగ నిలవా లన్న వుద్దేశ్యంతో తమవంతు సాయంగ రెండు లక్షల రూపాయలను అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మార్నేని రామకృష్ణ, మల్లపాటి నాగరాజు, చల్లా నాగయ్య, చల్లా బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండలం ఎస్సై సిహెచ్ కోటిరెడ్డి



**కొడవలూరు సెప్టంబరు 8 ప్రభాతవార్త**: కొడవలూ రు మండలం పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలను సిహెచ్ కోటిరెడ్డి చేపట్టారు. ఇతను వింజమూరు మండలం పోలీస్‌స్టేషన్ ఎస్సైగా విది నిర్వహణ చేస్తూ, బదిలీపై ఆదివారం కొడవలూరు మండ లంపోలీస్‌స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టినారు.

## వైభవంగా గ్రామోత్సవం



కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం తెల్లవారు జాము వరకు కోవూరు పురవధుల్లో గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. అంతకుముందు ఆలయంలో దండి సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు సన్మానం



కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : కోవూరులోని కోదండరామ స్వామి దేవస్థాన ఆలయం ప్రాంగణంలో ఆదివారం ఇటీవల పదవీ విరమణ చేసిన ఇరువురు ఉపాధ్యాయులకు శ్రీ పంచాక్షరి బ్రాహ్మణ జాగృతి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మహాకవి తిక్కన లలితా కళాపీఠ వ్యవస్థాపక అధ్యక్షులు ఆలూరి శిరోమణి శర్మ మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకమని, అటువంటి ఉపాధ్యాయులను సంక్షేమ సంఘం సన్మానం చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ చేసిన కె. దేవసేన , సూరపరాజు పద్మావతిలను సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువా, మెమెంటో పుష్పమాలతో సత్కరించారు. సంక్షేమ సంఘం వ్యవసాపక అధ్యక్షులు డి. నారాయణమూర్తి, అధ్యక్షులు ఎస్. భవాని ప్రసాద్‌రావు, శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

# స్టేట్ బ్యాంకు సిబ్బందిని పెంచండి

## సకాలంలో సేవలు అందించండి



**వలేటివారిపాలెం సెప్టెంబరు 8, ప్రభాతవార్త** వలేటివారిపాలెం భారతీయస్టేట్ బ్యాంకులో సిబ్బంది కొంత కొట్టుమిట్టాడుతుంది. కేవలం ముగ్గురు క్లర్క్‌లు, ఇద్దరు అధికారులతోనే కాలం గడుపుతున్నారు. వీరు డైలీ ట్రాన్సాక్షన్స్‌తోపాటు ఇతరత్రాబ్యాంకు పనులుకుహా జరవాల్సి ఉంటుంది. 16గ్రామాలకి చెందిన 20వేల మంది ఖాతాదారులు ఉన్నారు. రోజుకి సుమారు 300 మందికి పైగాఖాతాదారులు వివిద పనులుమీద బ్యాంకుకు వస్తుంటారు. 400ల దాకా ఓచర్ ట్రాన్సాక్షన్స్ జరుగుతుంది. బ్యాంకు రద్దీ దృష్ట్యా సిబ్బందిని పెంచాలని ఖాతాదారులు బ్యాంకు అధికారులుకు సూచిస్తున్నారు. వ్యవసాయ సీజను మొదలవడంతో రైతులు పంట రుణాల రెన్యువల్‌తోపాటు కొత్తగా తీసుకునే వారు బ్యాంకును ఆశ్రయిస్తున్నారు. పొదుపు మహిళలు పొదుపులోను సొమ్ము చెలి ంచు నిమిత్తం బ్యాంకు చుట్టూ తిరుగుతున్నారు. వీరికి 40వేలకి లోపు విత్‌డ్రాయల్‌కి అనుమతి లేకపోవడంతో అల్లాడుతున్నారు. కస్టమర్ సర్వీసు సెంటర్‌లకి కమీషన్‌లు ఇవ్వలేక అధికారులుకు పిర్యాదుచేయలేక సతమతమవుతున్నారు. సర్వీసుసెంటర్‌లు చేసే సేవలకు సైతం బ్యాంకుపై ఆదారపడుతున్నా రు. పిర్యాదు రానిదే మేమేమి చేయలేమని బ్యాంకు అధికారులు చెప్పున్నారు. దీంతో ఖాతాదారులు అధిక పనులకు బ్యాంకులపైనే ఆధారపడుతున్నా రు. లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లో స్టేట్‌బ్యాంక్ శాఖ లేదు. దీంతో ఈ రెండు మండలాలకి చెందిన పలు గ్రామాల ప్రజలు ఈ బ్యాంకుసేవలు వినియోగిస్తుంటారు. ఉన్నతాధికారుల అశ్రద్ధ, సిబ్బంది కొతర ఖాతాదారులు పెరగడం, పలు సర్వీసు పాయింట్‌ల అక్రమాలు ర్వీసపాయింట్‌లప ఉన్న అధికారులు లోపభూయిష్టమైన అజయాయిషీ ఖాతాదారులకు శాపంగామారింది. 1985లో స్థాపించిన ఈ బ్యాంకు అంచెలంచలు ఎదిగింది. ప్రస్తుతం 20వేలమందికి పైగా ఖాతాదారులు ఉన్నారు. పంటరుణాలు బ్యాంకురుణాలు, హౌసింగురుణాలు, పర్సనల్ రుణాలు, పొదుపు రుణాలు నిమిత్తం నిత్యం బ్యాంకు రద్దీగా ఉంటుంది. సుమారు 120కోటు ్లదాకా రుణాలు మంజూరుచేసిఉన్నారు. రూ.50కోట్లు పైగా డిపాజిట్స్ ఉన్నాయి. బ్యాంకులో ఇక్కట్లును ఉన్నతాధికారులు పరిశీలించాలని పలువురు ఖాతాదారులు విజ్ఞప్తిచేస్తున్నారు.



**సిబ్బందిని పెంచండి - వీరయ్య, మాజీఉపసర్పంచ్** వలేటివారిపాలెం స్టేట్ బ్యాంకుకి మంచి పేరుంది. కోట్లల్లో ట్రాన్సాక్షన్ జరుగుతుంది. అయినా చాలినంతమంది సిబ్బందిని నియమించడంలో బ్యాంకు అధికారులు వెనుకాదుతున్నారు. ప్రజలకు సేవచేయడంతో పాటు బ్యాంకుకు ఈ బ్రాంచ్ లాభదాయకంగా ఉంది. బ్యాంకులో గంటలు గంటలు నిలబడాల్సి వస్తుంది. కూలీనాలీచేసుకుని జీవించే చిన్న సన్నకారు రైతాంగానికి ఇబ్బందిగా ఉందని చుండి మాజీ సర్పంచ్ కామినేని వీరయ్య తెలిపారు. సిబ్బందిని పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## ధ్యానం చేస్తే ఆరోగ్యం,ఆనందం రాజరాజేశ్వరనాందస్వామి



**సంగం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని వినాయకచవితి పండుగను పురస్కరించుకొని శ్రీరాజరాజేశ్వరీ దేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి జ్ఞాన పీఠాదిపతులు రాజరాజేశ్వ రానందస్వామి ఆద్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మొదట మహాగణపతి హోమం, తరువాత శ్వాసమీద ధ్యాస, ధ్యానం యొక్క విశిష్టత, ధ్యానం వల్ల లాబాలు, సంపూర్ణ ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు, మనోభిష్టసిద్ధి, ఆత్మజ్ఞానం లభిస్తుందని స్వామి వివరించారు. అలాగే రాజరాజేశ్వరనాందస్వామి వినాయక చవితి యొక్క విశిష్టత గురించి తెలియజేశారు. పిఎస్ఎస్ఎం సంగం శ్రీహయగ్రీవ అగస్త్య పిరమిడ్ ధ్యాన శిక్షణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంగం ధ్యాన కేంద్రం నిర్వాహకురాలు ప్రవల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారు తులసి మొక్కలు పంపిణి చేశారు.

## సంగం బ్యారేజిని సందర్శించిన ఆత్మకూరు డిఎస్‌పి



**సంగం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** వినాయక చవితి నిమజ్జనాల నేపధ్యంలో సంగం బ్యారేజి ని ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్, సిఐలు వేమారెడ్డి, సిఐ గంగాదర్‌తో కలిసి సందర్శించారు. బ్యారేజి వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వినాయక చవితి నిమజ్జనాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నిమ జ్జనాలు నిర్వహించే చోటు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## లైలా కాన్వెంట్ వీధిలో ఘనంగా గణనాధుని వేడుకలు



బుచ్చి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని లైలాకాన్వెంట్ వీధిలో ఘనంగా గణనాధుని వేడుకలు నిర్వహించారు. గత 15 సంవత్సరాల నుండి వ్యాపారస్తులు గణనాధుని వేడుకలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ పెద్దఎత్తున అన్నదానం, కోలహలంగా ఉట్టికొట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున స్వామి వారిని భక్తులు దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీకరించారు.

## 15న పిట్టీ టాలెంట్ రివార్డు పరీక్ష




నెల్లూరు, సెప్టెంబరు8 ప్రభాతవార్త-విద్య విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి, గుర్తిచేందుకు తమ సంస్ద ఆద్వర్యంలో ఈనెల 15న వచ్చేనెల 6న రెండు విడతల్లో పిట్టీ టాలెంట్ రివార్డు పరీక్షలను నిర్వహించనున్నామని విజవాడకు చెందిన పిట్టీ కళాశాల డైరెక్టర్ పిన్నుపు రమేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్దానిక సీజన్స్ ఇన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలోని ప్రముఖ్య విద్యాసంస్దల్లో తమ సంస్ద ప్రప్రధమంగా ఉందన్నారు. గత 20 సంవత్సరాలుగా తమ సంస్ద ఆద్వర్యంలో ఈ టాలెంట్ పరీక్షను దేశవ్యాప్తంగా అన్నీ రాష్ట్రాల్లో, జిల్లా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ పరీక్షల ఫలితాల ఆదారంగా విద్యార్ధు ఏఏ సబ్జెక్టుల్లో ఏఏ ఫలితాలు వస్తున్నాయె అనలిస్టులద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి సుమారు 600 కోట్ల స్కాలర్‌షిప్‌లను అందించటం జరుగుతుందన్నారు. అలాగే 16కోట్ల నగదు బహుమతి కూడా అందించనున్నామని పేర్కొన్నారు. ఐఐటి, జేఈఈ ల్లో ప్రతభావంతులై కేవలం ఆర్దిక అసమానతలవల్ల ఉన్నత విద్యను అభ్యశించలేక పోతున్న వెనుకబడిన విద్యార్దులకు సైతం తాము కార్పోరేట్ రెస్పాన్సిబిలిటి కింద ఉచితంగా చదువు, హాస్పట్ వసతి కల్పించి శిక్షణ ఇస్తున్నామన్నారు. రానున్న విద్యాసంవత్సరంలో రాష్ట్రంలోని పలు విద్యాసంస్దలతో కలిసి మూడువిభాగాలుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంబించబోతున్నామన్నారు. అలాగే రాష్ట్రంలోని పలు విద్యాసంస్దలకు కర్యులంపై శిక్షణ సైతం ఇవ్వనున్నామన్నారు. ఆన్‌లైన్ ,ఆఫ్‌లైన్ విదానాల్లో నిర్వహించనున్నఈ టాలెంట్ పరీక్షల్లో పాల్గొన దలచిన విద్యార్దులు 8885549700 కాల్ చేసి వారి పేర్లను నమెదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంస్ద ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మిత్రబృందం వితరణ



కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : విజయవాడలోని పలు ప్రాంతాల్లో ఇటీవల వచ్చిన వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను కోవూరుకు చెందిన సుమతి, వారి మిత్రబృందంతో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆ ప్రాంతాలకు వెళ్లి వరద బాధిత కుటుంబాలకు సుమారు లక్ష రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అయిన వాటర్ బాటిళ్లు, బ్రెడ్డు, పాలు, పండ్లు దుప్పట్లను అందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బాబు, మిత్రమండలి సభ్యులు ఉన్నారు.

## కోనలో స్వర్ణ గరుడవాహనంపై శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి



**పెంచలకోన(రాపూరు), సెప్టంబరు8ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి ఆది వారం స్వామి వారిజన్మనక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా కోనలో స్వర్ణ గరుడో త్సవం నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్ల వారుజామున స్వామి వారి మూలమూర్తికి అబి ్షేకం, చందనాలంకరాము, ప్రత్యేక పుష్పాలంక రణ, ప్రత్యేకఅభిషేకం నిర్వహించారు. ఉద యం స్వామి వారి యాగశాలలో నృసింహ హోమం నిర్వహించారు. అనంతరంస్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారి కళ్యా ణోత్సవం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారినిపలు రకాలైన పుష్పాలతో శోభాయ మా నంగా ఆలంకరించి స్వామి వారికి అత్యంత ప్రీతిప్రాతమైన స్వర్ణ గరుడ వాహనంపైవుంచి కోనలోని మాఢవీధులలో వైభవంగా స్వర్ణ గరుడోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలోపాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ కె.వి.సాగర్ ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, శశి స్వామి, మధు స్వామి, నాగరాజు స్వామి తదితరులున్నారు.

# ఒక విద్యార్ధి ఒక టీచరు

## అధ్వానంగా విద్యాశాఖ పనితీరు



వలేటివారిపాలెం సెప్టెంబరు 8, ప్రభాతవార్త మండలంలో విద్యాశాఖ పనితీరు అధ్వా నంగా ఉంది. ఒక్కరు, ముగ్గురు, ఐదుగురు విద్యార్ధులతో పాఠశాలల నిర్వహిస్తుం డడంతో జనం ముక్కన వ్రేలేసుకుంటు న్నా రు. అధికారులు నిర్లక్ష్యం ప్రభుత్వ అశ్రద్ధను అసహ్యంచుకుంటున్నారు. ఉపాధ్యాయులు విలువైన సేవలుతోపాటు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుందని వ్యాఖ్యాని స్తున్నారు. మండలంలో 45ప్రాధమిక ప్రాధమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. సుమారు98 మంది టీచర్లు 1336మంది విద్యార్ధులకు విద్యాబోధన చేస్తున్నారు. అయితే పలు పాఠశాలలో ఒకరు, ముగ్గురు, ఐదుగురు ఆరుగురు, ఎనిమిది, తొమ్మిది ఇలా సింగిల్ డిజిట్‌కే విద్యార్ధులు పరిమితమై ఉన్నా రు. అయినా అవసరం లేనిచోట ఉపాధ్యాయులును కొనసాగించడంతో ఉపాధ్యాయసేవలుతోపాటు ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఏంజరిగిందంటే... వివరాల్లోకి వెళితే...** గత ప్రభుత్వ హయాంలో జీవోనంబరు 117 ద్వారా విద్యాశాఖలో పలు మార్పులు చేశారు. ఈ నేపధ్యంలో 3,4,5 తరగతులను సమీప పాఠశాలల్లో విలీనం చేశారు. వీరితో పాటు ఉపాధ్యాయులును సైతం వివిద కారణాల ద్వారా అక్కడనుంచి తప్పించారు. దీంతో ఆ యా పాఠశాలల్లో 1,2 తరగుతుల్లో విద్యార్ధుల సంఖ్యగణనీయంగా తగ్గిపోయింది. దాదాపు 15పాఠశాలల్లో చాలినంతమంది విద్యార్ధులు లేక ఆయా పాఠశాలలు నిర్వీర్యం అయిపోయ్యాయి. దీంతో చాలావరకు ఆయా పాఠశాల విద్యార్ధులు ప్రైవేటు బాటపట్టారు. ఎందుకంటే ఆయా కుటుంబాలకు చెందిన పెద్దపిల్లలు అంతక ముందే ప్రైవేటు పాఠశాలల్లో చదువుతుండడం, ప్రైవేటు పాఠశాలలు వాహన సదుపాయం కల్పించడం తదితర కారణాల వలన 1,2 తరగుతుల్లో ఉండే పిల్లలు కూడా ప్రైవేటే బాటపట్టడం జరిగింది. వనలదల పూరు ,బొంతవారిపాలెం పాఠశాలల్లో పిల్లలు లేక మూసివేశారు. శాఖవరం హరిజనవాడలో 1ఒకరు, జనరల్‌లో 3గ్గరు, డిపెప్‌లో 9మంది, పోకూరు డిపెప్ పాఠశాలలో 6గురు, జనరల్‌లో 13మంది, బడేవారి పాలెంలో 11మంది, అయ్యవారిపల్లె డిపెప్‌లో14మంది, పోలినేనిపాలెం డిపెప్‌లో8మంది, వలేటివారిపాలెంలో 8మంది, కొండసముద్రం డిపెప్‌లో 9మంది, అత్తంటివారిపాలెం, కాగుటూరు పాఠశాలల్లో 5గురు చొప్పున ఇలా సింగిల్ డిజిట్‌కే పరిమితమైనారు. ఇది విద్యార్ధుల రోల్ మాత్రమే. రోజూ పాఠశాలకు హాజరయ్యేది మాత్రము నామమాత్రమే. అయితే ఇటీవల ప్రభుత ్వం పనిసర్దుబాబు చర్యలు చేపట్టింది. అయినా ఈ పాఠశాలల నిర్వహణలో ఏమాత్రం మార్పులేదు. అలానే కొనసాగుతున్నాయి. దీంతో ఉపాధ్యాయులు ఉసూరుమంటూ కూర్చొంటున్నారు. దీనికి తోడు విద్యార్ధులు ఒకరిద్దరైనా మధ్యాహ్నబోజనం నిర్వహణ తదితర బోధనేతర పనులు సైతం చేపట్టా ల్సి ఉంది. ఇందులో బాగంగానే శాఖవరం జనరల్‌కి చెందిన ఓ ఉపాధ్యాయుడు వలసకార్మికులును బతిమిలాడుకొని బడికి రాబట్టారు.

**ఇపుడేమిచేయాలంటే....** తక్కువగా ఉన్న పిల్లలను సర్దుబాటు చేయాలి. శాఖవరంలో మూడు పాఠశాలలు ఉన్నాయి. మూడు పాఠశాలల్లో కలిసి 13మంది పిల్లలు ఉన్నారు. వీటినీ కలపొచ్చు. అదేవిధంగా పోకూరులో డిపెప్‌లో 6గురు, జనరల్‌లో 13మంది ఉన్నారు. ఈ రెండిటిని కలపొచ్చు. ఇకపోతే అయ్యవారిపల్లెలో డిపెప్ పాఠశాలను పక్కనే ఉన్న యూపీ స్కూలులో కలపొచ్చు. కాకుటూరు పాఠశాలలో ఉన్న 5గరు పిల్లలను పక్కనే గల కంచరగుంట పాఠశాలలో చేర్పించొచ్చు. అత్తంటివారిపాలెంలో ఉన్న 5గురు పిల్లలను, బడే వారి పాలెంలోని 11మందికి ప్రత్యామ్నయం ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ విషయమై యూటీఎఫ్ నేత మన్నం మాధవరావు మాట్లాడుతూ పిల్లలు లేని పాఠశాలలకు ప్రత్యామ్నయం చూడాల్సిందేనన్నారు.

**జిల్లా విద్యాధికారి ఏమన్నారంటే....** ఒకరు ఇద్దరు పిల్లలుకు టీచర్లు విలువైన సేవలు వినియోగించలేమని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు ప్రభాతవార్తతో తెలిపారు. మండల విద్యాశాఖాధికారి ద్వారా నిజనిజాలుతోకూడిన నివేదిక తెప్పించుకొని నిబందనల మేరకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు.

## ఆత్యాధునిక హంగులతో "సరయు హీరో" షోరూం పునఃప్రారంభం



**నెల్లూరు, సెప్టెంబరు8 ప్రభాతవార్త-విద్య** వినియోగదారులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలను వేగవంతంగా అందించేందుకు తమ షోరూంను ఆత్యాధునిక హంగులతో పునఃనిర్మించటం జరిగిందని సరయు హీరో షోరూం అధినేతలు అప్పల రాజ్‌కుమార్, దిలీప్ చక్రవర్తులు పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్దానిక మినీబైపాస్‌లోని షోరూంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు షోరూం పునఃప్రారంభం సందర్భంగా వాహన దారులను అనేక ఆఫర్లను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. విజయదశమి, దీపావళి పండుగల సందర్బంగా హీరో వాహనాన్ని బుకింగ్ చేసుకున్న వారికి దశరా ఆఫర్లతో కాకుండా మరో రూ.5వేల వరకు ఆఫర్లను అందించనున్నామన్నారు. అలాగే ప్రస్తుతం హీరో వాహనాన్ని వినియోగిస్తున్న వినియోగదారులు మరో హీరో వాహనాన్ని కోనుగోలు చేసేందుకు రెఫర్ చేసిన అటువంటి వారికి ఫుల్‌ట్యాంక్ ఫ్యూయల్ ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. అలాగే దశరాకు నూతన వాహనాలను కొలుగోలు చేయదలచిన వారికోసం స్పాట్ ఫైనాన్స్, స్పాట్ ఎక్ఛేంజ్, జీరో డౌన్ పేమెంట్, వంటి సదుపాయాలను కల్పించామన్నారు. అలాగే వాహన దారులకు ఉత్తమమైన సర్వీసును కూడా అందించటం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ఇతరదేశాలకు పరిమితమైన హార్లీ డేవిడ్‌సన్స్, ఈవీ వాహనాలను దేశంలో విక్రయాలు చేయనున్నామన్నారు. తోలుత జ్యోతి ప్రజ్వలన గావించి షోరూంను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్స్ బి.రామ్‌జీ, టి.బాబు, పి.విజయ్‌కుమార్, డి ఆంజనేయులు, పి.విజయ్ షోరూం సిబ్బంది మోహన్, తదితరులు పాల్గొన్నారు

## కేశినేనిని కలిసిన సోమయ్యగారి రమణ



**కావలి రూరల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడలో జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా కావలి రూరల్ మండల టిడిపి నాయకులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి సభ్యులు సోమయ్యగారి రమణ, ఇతర సభ్యులు ఆయనను, ఉపాధ్యక్షులు వెంకట ప్రశాంత్‌ను, సెక్రటరీ సానా సతీష్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.